నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
కరీంనగర్
మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023
KARIMNAGAR


# ఆదుకునే బీఆర్‌ఎస్సా.. దరిద్రపు కాంగ్రెస్సా?

## ఆలోచించి ఓటెయ్యండి



హుజూరాబాద్: రోడ్‌షోకు తరలివచ్చిన అశేష ప్రజానీకం, మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి, విప్ పాడి కౌశిక్‌రెడ్డి



- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి
- కర్ణాటక ప్రజలు చెంపలేసుకుంటున్నరు
- కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేసి రైతుబంధును ఆపినయ్
- రైతుల నోటికాడి బుక్క లాక్కున్నయ్
- ఆ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- మోదీ పిరమైన ప్రధాని
- వందల మందిని బలి తీసుకున్న బలిదేవత సోనియాగాంధీ
- హుజూరాబాద్‌లో రోడ్ షోలో తీవ్రస్థాయిలో ధ్వజం
- 30 వేలకు పైగా తరలివచ్చిన ప్రజలు
- జనసంద్రమైన పట్టణ వీధులు

.. 16లో

''రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటునే నిరంతర కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ కావాలా? మూడు గంటల కరెంటు చాలు అనే దరిద్రపు కాంగ్రెస్ కావాలా? మీరే ఆలోచించి ఓటేయండి. ఇప్పటికే కాంగ్రెస్‌కు ఓటేసి తప్పుచేశామని కర్ణాటక ప్రజలు చెంపలేసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి ఇక్కడ రావద్దు. కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేసి రైతుల నోటికాడి బుక్క లాక్కున్నట్టు రైతుబంధును ఆపించినయ్. ఆ పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి. మోదీ ప్రియమైన ప్రధాని కాదు.. పిరమైన ప్రధాని. కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ వందల మందిని బలితీసుకున్న బలిదేవత'' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో పార్టీ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. సుమారు 30 వేలకు పైగా వచ్చిన ప్రజలతో పట్టణ వీధులు కిక్కిరిసి పోగా, వారినుద్దేశించి అమాత్యుడు రామన్న ప్రసంగించారు.

**- హుజూరాబాద్/టౌన్/రూరల్, నవంబర్ 27**

# కాంగ్రెస్‌ను నమ్మితే భూములు ఖతమే

- పథకాలు పోతయ్.. జీవితాలు ఆగమైతయ్
- ధరణి లేకుంటే పాత రోజులే వస్తయ్.. ధరలు పడిపోతయ్
- సాగు విస్తీర్ణం తగ్గుతది.. బతుకు ఆగమైతది
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాశనమైతది
- మళ్లీ వలసలు మొదలవుతయ్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతాంగం
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక
- రైతుబిడ్డ కేసీఆర్‌కు అండగా ఉంటామని స్పష్టీకరణ



..మధ్యపేజీలో

## కాంగ్రెస్ వస్తే మా బతుకులు ఆగమే



మాది కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం. నాకు ఒకప్పుడు 12 ఎకరాల భూమి ఉండేది. అప్పట్లో ఎన్ని ఎకరాల భూములు ఉన్నా నీళ్లు లేక పంటలు పండే పరిస్థితి లేదు. అపుడు ఈ ప్రాంతంలో భూములకు రేట్లు లేవు. ఇరవై ఏండ్ల కింద 12 ఎకరాల్లో 14 వేలకు ఎకరం లెక్కన మూడెకరాలు అమ్ముకున్న. అపుడు మా ఊళ్లల్ల బతుకుడే కష్టముండే. ఈ ప్రాంతంల భయంకరమైన కరువు ఉండేది. 30 మీటర్ల లోతు బావులు తవ్వినా రెండెకరాలు పారకపోవు. అందుకే ఈ ప్రాంతంల భూములు కొనెతానికి ఎవరూ ముందుకు రాకపోవు. మూడేండ్లకెల్లి తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ కింద నీళ్లిస్తున్నరు. తరాల తరబడి నీళ్లు లేక బీళ్లుగా ఉన్న మా భూములు ఇప్పుడు బంగారం పండిస్తున్నయి. ఒకప్పుడు ఎకరానికి 14 వేలకు అమ్మిన నా భూమి ఇపుడు అదే ఎకరానికి రూ.30 లక్షలు. మూడేండ్లల్ల ఇసోంటి పరిస్థితి చూస్తమని ఏనాడు అనుకోలె. మూడేండ్ల కింద రోడ్డు పక్కన ఉన్న నా భూమి 10 లక్షలకు ఎకురం ఉండె. ఇపుడు రూ.90 లక్షలు, రూ.కోటికి అడుగుతున్నరు. దీనికి కారణం కాళేశ్వరం నీళ్లు రావడమే. అప్పటి నుంచి ఇప్పటిదాకా కాంగ్రెస్ అధికారంల ఉంటే మా పరిస్థితి ఇట్ల ఉండేటిది కాదు. ఎక్కడేసిన గొంగడి గక్కన్నే అన్నట్టే మా పరిస్థితి ఉండేది. ఇపుడు సుతం తప్పిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నీళ్లియ్యరు. కరంటియ్యరు. మల్ల ఎప్పటి సిప్ప ఎనుగుల్నే అన్నట్టు మా బతుకులు ఆగమైతయి. అందుకే రైతులు సోయి లేకుంట ఓట్లేయ్యద్దు..

**- ముసుకుల కిష్టారెడ్డి, సీతారాంపూర్, చిగురుమామిడి మండలం**

## చీకటి రోజులు మళ్లొస్తయ్

కరెంటు కోతలతో ఆగమైతం

.. 13లో

## పైరవీకారుల రాజ్యమే..

కాంగ్రెస్‌కు ఓటేస్తే భూములకు రక్షణ కరువే

.. 12లో

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కరీంనగర్ నియోజకవర్గ ప్రగతిని నిర్దేశించే ఎన్నికలు ఇవి
- రాజకీయ వ్యాపారం చేస్తున్న బండి సంజయ్
- నగరంలో అభివృద్ధి పను లన్నీ నేనే పూర్తి చేస్తా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- నగరంలోని పలు చౌర స్తాల్లో కార్నర్ మీటింగ్

.. 14లో



కరీంనగర్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్



# ష్.. గప్‌చుప్

## నేటి సాయంత్రం నుంచి ప్రచారం బంద్

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి నేడు తెరపడనున్నది. దాదాపు నెల రోజుల నుంచి హోరాహోరీగా సాగుతున్న క్యాంపెయిన్, మంగళవారం సాయంత్రం 5 గంటలకు బంద్ కానున్నది. గురువారం పోలింగ్ నేపథ్యంలో 48 గంటల ముందే ఓట్ల అభ్యర్థన నిలిపి వేయాల్సి ఉండగా, జిల్లాల వారీగా యంత్రాంగం మరింత నజర్ పెట్టింది. ఎల్లుండి పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నది. నేటి సాయంత్రం 5నుంచి డిసెంబర్ ఒకటో తేదీ ఉదయం 7గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నది. ఇటు సోమవారం ఎక్కడికక్కడ ప్రచారం హోరెత్తింది.

**- కరీంనగర్, నవంబర్ (నమస్తే తెలంగాణ)**